

మన అవసరాలను గుర్తిద్దాం
భాగస్వాములను ఆహ్వానిద్దాం
ప్రభుత్వ పథకాలను వినియోగించుకుందాం
సమష్టిగా పనిచేద్దాం..
స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధిద్దాం..
వివరాలకు: www.smart.ap.gov.in
మీ సంబంధిత తహసిల్దార్ / ఎండీఓ కార్యాలయాలలో సంప్రదించగలరు.
Smart Village - Smart Ward
Towards Smart Andhra Pradesh
స్మార్ట్ గ్రామాలు, స్మార్ట్ వార్డులతో
స్మార్ట్ ఆంధ్రప్రదేశ్
మన గ్రామం... మన బాధ్యత...
POLICE
వివరాలకు:
www.smart.ap.gov.in
మీ సంబంధిత తహసిల్దార్ / ఎండీఓ కార్యాలయాలలో సంప్రదించగలరు.

## ‘స్మార్ట్ గ్రామం/స్మార్ట్ వార్డు’ అంటే ఏమిటి?

స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే ఈ ప్రభుత్వ ధ్యేయం. శాస్త్ర, సాంకేతిక ఫలాలను అందిపుచ్చుకుంటూ పేదరికం లేని, ఆర్థిక అసమానతల్లేని, ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన గ్రామాలను నిర్మించుకోవడమే ‘స్మార్ట్ వార్డు/గ్రామం’ లక్ష్యం. ఇలా రూపొందిన స్మార్ట్ గ్రామాలు, వార్డులు కలిపితే మన రాష్ట్రం ‘స్మార్ట్ ఆంధ్రప్రదేశ్’గా ఆవిర్భవిస్తుంది.

## స్మార్ట్ గ్రామాలు/వార్డులు ఎక్కడ?

ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 12,918 గ్రామ పంచాయతీలలో, 3465 మునిసిపల్ పట్టణాలలో వున్న అన్ని వార్డులలో ఏకకాలంలో ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపడుతున్నారు.

## ప్రారంభం ఎప్పుడు?

జనవరి 18 వ తేదీ ఆదివారం స్వర్గీయ ఎన్టీఆర్ వర్థంతి రోజున పశ్చిమగోదావరి జిల్లాలో గౌ. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు 18 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. అదేరోజు రాష్ట్రమంతటా అన్ని గ్రామాలు, పట్టణాలలో ‘స్మార్ట్ గ్రామం/స్మార్ట్ వార్డు’ కార్యక్రమం ఆరంభం అవుతుంది.

## ‘స్మార్ట్ గ్రామం/స్మార్ట్ వార్డు’ ఎందుకు?

“సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు” అని ప్రబోధించిన ఎన్టీఆర్ మాటలే స్ఫూర్తిగా ఆకలిని అంతమొందించి, ఆహార భద్రతను సాధించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, శాస్త్ర సాంకేతిక, పారిశ్రామిక, నైపుణ్యాభివృద్ధిని సాధించడమే ‘స్మార్ట్ గ్రామం/వార్డు’ నిర్దేశిత లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లో వనరులకు లోటు లేదు. అపారమైన జలరాశి, ఖనిజరాశి, సుదీర్ఘ కోస్తాతీరం, పుష్కలమైన మానవ వనరులు మన సొంతం. ఈ వనరులన్నీ సద్వినియోగ పర్చుకుని గ్రామాల సర్వతోముఖాభివృద్ధి సాధించడమే అసలు లక్ష్యం. ఎక్కడైనా ప్రజల భాగస్వామ్యం వుంటేనే ప్రగతి సుసాధ్యమవుతుంది. ఈ ఆలోచనతోనే ప్రభుత్వం అమలుపరచే అనేక అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను సమన్వయంచేసి సరిగ్గా అమలుచేయడానికి ప్రజలను ప్రత్యక్ష భాగస్వాములను చేయడానికే ‘స్మార్ట్ గ్రామం/వార్డు’ రూపొందించారు.

## ‘స్మార్ట్ గ్రామం/స్మార్ట్ వార్డు’ భాగస్వాములు ఎవరు?

సమస్త భారతీయులందరూ భాగస్వాములే. ఉద్యోగ, వ్యాపారాల కోసం సొంత ఊళ్లు వదిలివెళ్లిన ప్రవాసులందరూ ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం తీసుకోవచ్చు. ప్రవాస భారతీయులు, ప్రవాసాంధ్రులు, ప్రవాస గ్రామస్థులు ఈ కార్యక్రమ పథ నిర్దేశకులు. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవాసంస్థలు, కార్పొరేట్ సంస్థలు, వృత్తి, ఉద్యోగాలలో ప్రముఖులు, ఇంకా అఖిల భారత సర్వీస్ అధికారులు, రాష్ట్ర సర్వీస్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చు. వీరంతా వారు ఎంపిక చేసుకున్న గ్రామాలు, వార్డులలో భాగస్వాములై వాటి అభివృద్ధికి కార్యాచరణ చేపడతారు.



## ‘స్మార్ట్ గ్రామం/స్మార్ట్ వార్డు’ అమలు ఎలా?

‘జన్మభూమి-మాఊరు’ కార్యక్రమంలో ప్రజలనుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ అంశాలను క్రోడీకరించి, తయారుచేసిన సూక్ష్మ ప్రణాళికలతో ‘స్మార్ట్ గ్రామం/వార్డు’ లక్ష్యాలను రూపొందించారు. అలాగే, 2011 జనాభా గణాంకాలు, 2012 అత్యంత పేదరికంలో వున్న ఎస్సీ, ఎస్టీ వర్గాల సమాచారాన్ని సేకరించి సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి అమలుచేస్తారు.

## ‘స్మార్ట్ గ్రామం/స్మార్ట్ వార్డు’లో భాగస్వాముల ఎంపిక ఎలా?

‘స్మార్ట్ గ్రామం/వార్డు’ కార్యక్రమ సమగ్ర వివరాలను పొందుపరుస్తూ www.smart.ap.gov.in అనే వెబ్ పోర్టల్‌ను రూపొందించారు. ‘స్మార్ట్ గ్రామం/వార్డు’ కార్యక్రమంలో భాగస్వాములు కావాలనుకునేవారు ఈ పోర్టల్ ద్వారా నేరుగా చేరవచ్చు. పోర్టల్ ద్వారా వీరంతా తొలుత తమ వివరాలు తెలియపర్చి పేర్లను నమోదు చేసుకోవాల్సివుంటుంది. వారు అందించిన వివరాల ఆధారంగా సంబంధిత అధికారులు వారిని సంప్రదిస్తారు. అలాగే వివిధ జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులను సంప్రదించడం ద్వారా కూడా ఔత్సాహికులు వివరాలు తెలుసుకోవచ్చు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సీనియర్ ఐఎఎస్ అధికారి, ఐఎఫ్ఎస్ అధికారి, ఆర్డీవో సభ్యులుగా వున్న కమిటీ ఈ ప్రతిపాదనలను పరిశీలించి ఆమోదాన్ని తెలుపుతుంది.

## ‘స్మార్ట్ గ్రామం/వార్డు’లో అభివృద్ధి సూచికలు ఏమిటి?

ఏదేని ఒక గ్రామం లేదా వార్డు ‘స్మార్ట్ గ్రామం/వార్డు’గా రూపొందిందనడానికి ప్రభుత్వం కొన్ని ప్రమాణాలను ఏర్పరచుకుంది. ఇరవై కచ్చిత అభివృద్ధి సూచికల ఆధారంగా ఆ గ్రామం లేదా ఆ వార్డు నిర్దేశిత లక్ష్యాన్ని సాధించి ‘స్మార్ట్ గ్రామం/వార్డు’గా మారినట్టు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వచ్చు. ఈ అభివృద్ధి సూచికల్లో ముఖ్యాంశాలు కొన్ని: ఇంటింటికీ మరుగుదొడ్డి, బహిరంగ మల విసర్జన నిరోధించడం, ఇంటింటికీ శుభ్రమైన తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఐదేళ్లలోపు పిల్లలలో పోషకాహార లోప నివారణ, మాతా శిశు మరణాల నిరోధం, ఆసుపత్రులలోనే కాన్పులు, జీరో స్కూల్ డ్రాపవుట్స్ సాధించడం, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను నిరోధించడం, యువతలో నైపుణ్యాభివృద్ధి, ప్రతి ఇంటిలో రెండు బ్యాంకు అకౌంట్లు, ప్రతి రైతుకు సాయిల్ హెల్త్ కార్డు, ఇంటింటికీ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ, ప్రతి గ్రామం/వార్డులో నీటి సంరక్షణ.

## ‘స్మార్ట్ గ్రామం/స్మార్ట్ వార్డు’ కోసం సంప్రదింపులు ఎలా?

‘స్మార్ట్ గ్రామం/వార్డు’ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీరాజ్‌శాఖ, పట్టణ ప్రాంతాలలో మునిసిపల్, పట్టణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. రాష్ట్రస్థాయిలో ప్రణాళికావిభాగం ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తుంది. రానున్న రెండునెలలలో రాష్ట్రమంతటా విస్తృతంగా ప్రచారం కల్పించి కార్యక్రమాన్ని అమలుచేస్తారు. -ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము